మార్పు కోసం...
# మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

విలేకరులు కావలెను
హైదరాబాద్, అమరావతి కేంద్రాలుగా నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు విలేకరులు కావలెను
మరిన్ని వివరాలకు సంప్రదించండి
సెల్:9154842842

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 219 31 బుధవారం, జనవరి 2024 పేజీలు: 4/వెల రూ5/-

వంట అయ్యాక గరిటె తిప్పినట్లుగా

## కాంగ్రెస్ ప్రభుత్వం తీరు

## హరీశ్ రావు చురక



స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందించే కార్యక్రమంపై మాజీ మంత్రి విమర్శలు

బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తే కాంగ్రెస్ నియామక పత్రాల జారీ పేరిట హడావుడి చేస్తోందని విమర్శ

ఉద్యోగ నోటిఫికేషన్లు ఎప్పుడు ఇస్తారని ప్రశ్న

2 లో

# అవసరం లేదు



నితీశ్ కుమార్ వ్యవహారంపై తొలిసారి స్పందించిన రాహుల్

కాంగ్రెస్ పై తీవ్ర ఆరోపణలు చేసి కూటమి నుంచి తప్పుకున్న నితీశ్

బీజేపీతో చేయి కలిపి మరోసారి బీహార్ సీఎంగా ప్రమాణస్వీకారం

కొంచెం ఒత్తిడి తగలగానే యూ-టర్న్ తీసుకున్నాడన్న రాహుల్

ఇండియా కూటమిలో కాంగ్రెస్ ఆధిపత్య ధోరణి ప్రదర్శి స్తోందంటూ ఆరోపణలు చేసి, బీహార్ లో మహా ఘట్ బంధన్ కూటమికి గుడ్ బై చెప్పిన బీహార్ సీఎం నితీశ్ కుమార్... బీజేపీతో జట్టుకట్టి మరోసారి సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, నితీశ్ కుమార్ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తొలిసారిగా స్పందించారు. ఈయన (నితీశ్ కుమార్) మాకు అవసరం లేదు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కొద్దిగా ఒత్తిడి తగలగానే యూ-టర్న్ తీసుకున్నాడు అని విమర్శించారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర బీహార్ లో కొనసాగుతోంది. బీహార్ లో పూర్ణియా వద్ద ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. బీహార్ లో కులగణన కారణంగానే నితీశ్ కూటమి నుంచి తప్పుకున్నాడని, కులగణనపై కాంగ్రెస్ పట్టుబట్టడం నితీశ్ కు నచ్చలేదని అన్నారు. బీహార్ లో మహా ఘట్ బంధన్ కూటమి సామాజిక న్యాయం కోసం పోరాడుతుందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

## ఏపీ బడ్జెట్ సమావేశాలకు డేట్ ఫిక్స్

ఫిబ్రవరి 5 నుంచి బడ్జెట్ సమావేశాలు

మూడు నుంచి ఐదు రోజుల పాటు సమావేశాలు జరిగే అవకాశం

ప్రస్తుతం ప్రవేశ పెట్టేది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ మాత్రమే




ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 5వ తేదీ నుంచి జరగనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మూడు నుంచి ఐదు రోజుల పాటు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ ఏడాది ఏప్రిల్ లో ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను మాత్రమే ప్రవేశ పెట్టనున్నారు. ఎన్నికలు పూర్తయ్యాక కొత్త ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం జరుగుతుంది. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను ఎన్నికలు జరిగే సంవత్సరంలో ప్రవేశపెడతారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వ ఖర్చుల కోసం అవసరమైన నిధులను కాన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి తీసుకుంటారు. దీనికి ఆమోదం తెలపడం కోసమే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సెషన్స్ నిర్వహిస్తారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం నెలకొంది. టీడీపీ, జనసేనలు పొత్తులో బరిలోకి దిగబోతున్నాయి. వైసీపీ, కాంగ్రెస్ పార్టీలు సింగిల్ గా పోటీ చేయబోతున్నాయి. ఇప్పటికే అన్ని పార్టీలు ప్రచార రంగంలోకి దూకాయి.

## ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ పోరు

ఢిల్లీలో ధర్నా యోచనలో

పిసిసి చీఫ్ షర్మిల




**అమరావతి,జనవరి30(మరో ఉదయం):**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు దగ్గర పడుతున్న టైంలో ఇప్పుడు మరోసారి ప్రత్యేక హోదా తెరపైకి వచ్చింది. అధికార ప్రతిపక్షాలు దీన్ని పెద్దగా పెట్టించు కోకపోయినా కాంగ్రెస్ దీన్ని హైలెట్ చేస్తోంది. పదేళ్లుగా ప్రత్యేక హోదా అంశాన్ని బీజేపీతో కుమ్మక్కై అన్ని పార్టీలు పక్కన పెట్టే శాయని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరో పిస్తున్నారు. కాంగ్రెస్ అధి కారంలోకి వస్తే కచ్చితంగా ప్రత్యేక హోదాను ఇస్తామని అంటు న్నారు. ప్రత్యేక హోదాను ప్రజల్లోకి మరోసారి తీసుకెళ్లేం దుకు షర్మిల బహి రంగ సభల్లో చెప్పడమే కాకుండా ఇప్పుడు ఏకంగా ఢిల్లీ వేదికగా పోరాటాలు చేయ నున్నారు. ఫిబ్రవరి 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయ నున్నారు. పదేళ్ల క్రితం ప్రత్యేక హోదా పదేళ్లు ఇస్తామని చెప్పిన బీజేపీ మాట తప్పిందని ఇది నమ్మక ద్రోహం అని నిరసన చేపట్ట నున్నారు. దీనికి కాంగ్రెస్ అధి నాయకత్వం నుంచి సీనియర్ లీడర్లు రానున్నారు. ప్రస్తుతం న్యాయ్ యాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ కూడా ఈ ధర్నాలో పాల్గొం టారని చెబు తున్నారు.

## రాజ్యసభకు సత్నామ్ సింగ్ నామినేట్

హర్షం వ్యక్తం చేసిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జనవరి30(మరో ఉదయం):**

చండీఘడ్ యూనివర్శిటీ ఛాన్సలర్ సత్నామ్ సింగ్ సంధును రాజ్యసభ సభ్యుడిగా రాష్ట్రపతి నామినేట్ చేశారు. సత్నామ్ సింగ్‌ను రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ చేయడాన్ని స్వాగతిస్తున్నట్టుగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్ సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. సంధును రాజ్యసభకు నామినేట్ చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. సత్నామ్ సింగ్ ప్రఖ్యాత విద్యావేత్త, సామాజిక సేవకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అతను అట్టడుగు స్థాయి ప్రజలకు వివిధ మార్గాల్లో సేవ మార్గంలో ఉన్నారు.సత్నామ్ సింగ్ ఎప్పుడూ జాతీయ ఐక్యతను పెంపొందిం చారని, ఎన్నారైలతో కలిసి పని చేశారని ప్రధాని మోదీ అన్నారు. ఆయన రాజ్యసభకు నామినేట్ కావడం తాను శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే రాజ్యసభ కార్యకలాపాలు ఆయన అభి,ప్రాయాలతో సుసంపన్నం అవుతాయని విశ్వసిస్తున్నానని మోదీ అన్నారు.

## ఇక నేరుగా ప్రజల్లోకి

# వెళతా



2న ఇంద్రవెల్లి సభతో ప్రారంభిస్తా

పార్లమెంట్ ఎన్నికల్లో ఫలితాలు సాధించడమే లక్ష్యం

సిఎ రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి30(మరో ఉదయం)**

ప్రజల్లోకి వెళ్లేందుకు 2వ తేదీ నుంచి సభలు నిర్వహిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యా నించారు. 2వ తేదీన ఇంద్రవెల్లిలో సభ ఉందని... నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు ఇంకా 60 రోజులలో జరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు గాంధీభవన్‌లో సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ... ఇప్పటికే రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ వచ్చిందని.. తెలంగాణలో కూడా రాజ్యసభ ఎన్నికల జరుగుతున్నాయని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా ఇన్‌చార్జీలను నియమించినట్లు తెలిపారు. పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా సభలు నిర్వహించి ముందుకు పోవాలని కోరారు. అభ్యర్థుల ఎంపిక పూర్తిగా అధిష్ఠానం చూసుకుంటుందన్నారు. హైకమాండ్ తెలంగాణకు పరిశీలకులను నియమించిందని వివరించారు. హరీష్ చౌదరీ చైర్మన్‌గా కమిటీ పనులు చేస్తుందని స్పష్టం చేశారు. ఆ కమిటీ అభ్యర్థుల ఎంపిక చూసుకుంటుందని చెప్పారు. మనం కష్టపడి కాంగ్రెస్ విజయం సాధించే విధంగా కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొ న్నారు.

# నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

ఫిబ్రవరి1న ఆర్థికమంత్రి ఓటాన్ అకౌంట్ బడ్జెట్

**న్యూఢిల్లీ,జనవరి30(మరో ఉదయం):**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కొత్త భవనంలో నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో చివరి బడ్జెట్ సమావేశం మొదలవుతుంది. ఉభయ సభలను ఉద్దేశించి ముర్ము ప్రసంగిస్తారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం నాడు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను లోక్ సభలో ప్రవేశ పెడతారు. ఏప్రిల్-మే నెలలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రతిపాదిస్తారు. ఎన్నికల నేపథ్యంలో విధానపర ప్రకటనలు ఏమి ఉండకపోవచ్చు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కు పార్లమెంట్ ఆమోదం తెలిపితే ఏప్రిల్- జులైకి కావాల్సిన నిధులను ప్రో రేటా ప్రాతిపదికన భారత సంఘటిత నిధి నుంచి తీసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. సార్వత్రిక ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం 2024-25 ఏడాదికి జూన్‌లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ క్రమంలో కొత్త పథకాలు లేదా విధానాలు ప్రకటించే అవకాశం ఉండకపోవచ్చు. ఆర్థికమంత్రిగా వరసగా ఆరోసారి నిర్మలా సీతారామన్ బడ్జెట్ సమర్పిస్తున్నారు. ఐదు సార్లు పూర్తిస్థాయి బడ్జెట్ సమర్పించారు. ఈ సారి ఓటాన్ అకౌంట్ బ్జడెట్ ప్రతిపాదిస్తారు. వరసగా ఆరోసారి బ్జడెట్ సమర్పించిన మహిళ నేతగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించారు. మాజీ ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ అత్యధికంగా పది సార్లు బ్జడెట్ ప్రవేశపెట్టారు. ఆ తర్వాత స్థానంలో నిర్మలా సీతారామన్ నిలుస్తారు. అరుణ్ జైట్లీ, పి చిదంబరం, యశ్వంత్ సిన్హా, మన్మోహన్ సింగ్ ఐదు సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ బ్జడెట్ ప్రవేశపెట్టారు. ఇందిరా తర్వాత బడ్జెట్ ప్రతిపాదించిన మహిళా నేతగా నిర్మలా సీతారామన్ నిలిచారు. 2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. అరుణ్ జైట్లీ కేంద్ర ఆర్థిక మంత్రిగా పనిచేశారు. 2014-15, 2015-16, 2016-2017, 2017-2018, 2018-2019 ఐదుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. జైట్లీ అనారోగ్యానికి గురికావడంతో 2019-2020 మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం పీయూష్ గోయల్‌కు వచ్చింది. 2019లో మోదీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వచ్చింది. జైట్లీ సూచనలతో నిర్మలా సీతారామన్‌కు ప్రధాని మోదీ ఆర్థిక శాఖ బాధ్యతలను ఇచ్చినట్టు తెలుస్తోంది. అలా వరసగాబడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం వచ్చింది. రెండో అత్యధిక బడ్జెట్ ప్రవేశపెట్టిన నేతగా రికార్డు సృష్టించారు. తన బ్జడెట్‌లో సంస్కరణలకే నిర్మలా సీతారామన్ ప్రాధాన్యం ఇచ్చారు. సూట్ కేసులా కాకుండా రాజముద్ర ఉన్న ఎరుపు రంగు వస్త్రంలో బడ్జెట్ ప్రతులను తీసుకొచ్చే సంప్రదాయానికి నిర్మలా సీతారామన్ శ్రీకారం చుట్టారు.ఓట్ ఆన్ అకౌంట్ బ్జడెట్‌లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధిని 50 శాతం పెంచే అవకాశం ఉంది. కిసాన్ సన్మాన్ పథకం ద్వారా భూమి ఉన్న రైతులకు ఏడాదికి రూ.6 వేల పంట సాయాని మూడు విడతలుగా అందిస్తున్నారు. ఇప్పుడు దానిని రూ.9 వేలకు పెంచే అవకాశం ఉంది. దీంతో ప్రభుత్వంపై రూ.12 వేల కోట్ల భారం పడనుంది. ప్రస్తుత సమావేశాల్లో 19 బిల్లులు ఆమోదించే అవకాశం ఉంది. ఇన్‌కమ్ ట్యాక్స్ తదితర విషయాల్లో పాతపద్ధతినే అవలంబించే ఛాన్స్ ఉంది.

మార్పు కోసం..
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## దేశంలో కులగణన రాజకీయాలు !

దేశంలో కుల రాజకీయాలు, వర్గ రాజకీయాలు నడుస్తున్నాయి. రాజకీయ నాయకుల ఎజెండా ఓట్లు కొల్లగొట్ట డమే తప్ప మరోటి కాదు. కులాల వారీగా విభజించి ఓట్లు కొల్లగొట్టే ఎత్తులకు ప్రయత్నాలు మొదల య్యాయి. దీనిని అడ్డుకోవాలన్న ధ్యాస మేధావివర్గంలో లేకుండా పోతోంది. బీహార్‌లో మొదలైన కులగణన చిచ్చు..ఇప్పుడు దేశంలో క్యాన్సర్‌లా విస్తరిస్తోంది. నిజానికి ఆర్థిక అసమానతలపై జనాభా గణన జరగాలి. ఏ గ్రామానికి వెళ్లినా ఉన్నవారెవరో..లేని వారెవరో ప్రత్యక్షంగా కనినిస్తుంది. ఇళ్లు ఉన్నవారు లేని వారు కూడా కనినిస్తారు. ఆర్థికంగా బలవంతులు ఎవ్వరో..బలహీనులు ఎవ్వరో కనిపిస్తుంది. అంతెందుకు ఇప్పుడున్న తెల్ల రేషన్ కార్డుదారుల్లో వేలాదిమంది ఆర్థికంగా ఉన్నతవర్గాలు ఉన్నాయి. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్ పొందేందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో తెల్ల కార్డులు పొందారు. ఈ రెండు రాష్ట్రాల్లో కార్డుల ఆధారంగా వారి ఆర్థికస్థితిగతులను లెక్క కట్టగలమా అన్నది చెప్పాలి. కులగణన చేపట్టాలని ఇరు తెలుగు రాష్ట్రాల్లో తీసుకున్న నిర్ణయం వల్ల కులాల సంఖ్య తేలవచ్చు.. కానీ ఆర్థికస్థితిగతులు తేలవు. కులాల కుంపట్లు పోవాలని కోరుతున్న వారే ఇప్పుడీ కులగణనకు పూనుకోవడం దారుణం. కారణమేంటంటే కులాల వారీగా ఓట్లు పొందాలన్న రాజకీయ కారణమే వారిని ఇలా చేయిస్తోంది. సామాజిక వెనకబాటుతనం గతంలో లాగా లేదు. కులాల మధ్య అంతరాలను తొలగించాల్సిందే. సమాజంలో అంతా ఒక్కటే అన్న భావన పెంపొందించే చర్యలు కావాలి. కులాల ఆధారంగా ఇది సాధ్యం కాదు. దేశ రాజకీయాల్లో ఇప్పుడు వీస్తున్న గాలి కులగణన, అంటే వెనుకబడిన తరగతుల జనాభా లెక్కలు తేల్చడం, కులాల వారీగా జన గణనను చేపట్టడం మాత్రమే అవుతుంది. అలాంటి వారి ఆర్థిక స్థితిగతులను కూడా చేపడితే..మున్ముందు వెకబడిన వర్గాలకు ఏవైనా పథకాలు అమలు చేయాలన్నప్పుడు ఇలాంటి వారిని గుర్తించడం సులవు కాగలదు. జాతీయ స్థాయిలో దీనిని నిర్వహించడానికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరాకరించింది. ఇది సమాజాంలో అసంతృప్తులకు, విభజనకు కారణం అవుతుందని భావించారు. ఇది ముమ్మాటికీ నిజం. దీంతో సమాజంలో చీలిక వస్తుంది. అంతరాలు ఏర్పడుతాయి. అయితే ఈ వాదాన్ని ఎవ్వరు కూడా పట్టించు కోవడం లేదు. కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో కులగణనకు అంగీకరించింది. ఈ క్రమంలో తెలంగాణలో కులగణనకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూనుకుంటోంది. గతంలోనే బీహార్ లోని నితీశ్ కుమార్ నాయకత్వంలోని జెడి (యు)–, ఆర్‌జెడిల మహాఘట్ బంధన్ ప్రభుత్వం తొలిసారిగా ఆ రాష్ట్రంలో కులప్రాతిపదిక జనాభాలెక్కల సేకరణను పూర్తి చేసింది. ఆంధ్రప్రదేశ్ కూడా దీనిని చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణన ఆవశ్యకతను గుర్తించి తాము అధికారంలోకి వస్తే జాతీయ స్థాయిలో దీనిని జరిపిస్తామని ప్రకటించారు. తెలంగాణలో కులగణనను చేపడతామని మొన్న జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచార సమయంలో రాహుల్ గాంధీ వాగ్దానం చేశారు. అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తాజాగా నిర్ణయం తీసుకొంది. త్వరలో జరగబోయే బడ్జెట్ సమావేశాల్లోనే కుల గణనకు సంబంధించిన బిల్లు ప్రవేశపెడతారని తెలుస్తు న్నది. దీనికి సంబంధించిన విధివిధానాల ఖరారుకు ప్రత్యేక కమిటీ వేసి బీహార్‌లో జరిగిన పద్ధతిని అధ్యయనం చేయించనున్నారని సమాచారం. రాష్ట్రంలో కులగణన చేపట్టబోతున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాహుల్ గాంధీ అభినందించారు. ఎందుకంటగే ప్రకటించిన హామీ మేరకు ముందుకు సాగుతున్నారు. నిజానికి దీని అవసరం లేదని వారు గుర్తించడం లేదు. సమాజంలో అంతరాలను తొలగించే ప్రయత్నం కానీ, అధ్యయనం కానీ జరగడం లేదు. దేశంలో అత్యధిక జనం ఇంకా పేదరికంలోనే

మగ్గుతున్నారు. సగానికి మించిన జన సంఖ్య సరైన తిండి, ఇల్లు, ఇతర మానవీయ జీవన సౌకర్యాలకు దూరంగా బతుకుతున్నారు. ఈ పేదరికం అన్నది కులాన్ని అంటిపెట్టుకొని లేదు.. ఉన్నతవర్గాలుగా చెబుతున్న అనేక కులాల్లో పేదలు లెక్కకు మిక్కిలి ఉన్నారు. బ్రాహ్మణవర్గాల్లో నేటికీ యాచకవృత్తితో బతుకుతున్న వారు లక్షల్లో ఉన్నారు. వీరిని ఉన్నత కులాలుగా పిలుస్తున్నా..వీరికి ఏ పథకం అందడం లేదు. నిజానికి భారతదేశంలో శ్రామికవర్గాలకు చెందిన వారే ఇప్పటికీ దుర్భర దారిద్య్రంలో ఉన్నారు. ఇందులో అన్ని కులాల వారు ఉన్నారు. తమ బతుకుదెరవు కోసం వీరు నిత్యకూలీలుగా ఉన్నారు. వీరికి సరైన న్యాయం జరగాలంటే కులాలవారీ జనగణన అవసరం లేదు. కుటుంబాల ఆధారంగా ఆర్థిక గణన జరగాలి. కొత్తగా మరికొన్ని కులాల వారికి రిజర్వేషన్లు కల్పించాలన్న ఆలోచనలు కూడా మంచిది కాదు. అమెరికాలో నేటికీ కులాల ఆధారంగా లెక్కలు తీయడం లేదు. ఇక్కడి నుంచి అక్కడికి వెళ్లిన వారు తమ కులాల గురించి మాట్లాడడం లేదు. బ్రిటిష్ వారు 1931లో సేకరించిన కులాలవారీ లెక్కల తరవాత సమాజంలో మార్పులు వచ్చాయి. అనేక కులాల వారు స్వశక్తితో పైకి వచ్చారు. తమకంటే హోదాను ఏర్పరచుకున్నారు. సమాజంలో ఉన్నతవర్గాలుగా చెలామణి అవుతున్నారు. ప్రభుత్వాలు ఇప్పటికీ కులాల కుంపట్ల మీదనే ఆధారపడుతున్నాయి. ఏ వర్గానికి, ఏ మేలు చేయాలన్నా కులాల ఆధారంగానే లెక్కలు వేస్తున్నారు. ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. నిజానికి సమగ్ర సామాజిక సర్వే తప్పనిసరి. విద్య, ఉద్యోగాల్లో దక్కుతున్న రిజర్వేషన్లు అర్హులకు దక్కడం లేదు. రిజర్వేషన్లు పొందిన వారు ఆర్థికంగా బాగుపడ్డా ఇంకా కులాల ఆధారంగా లబ్ధి పొందుతు న్నారు. దీనిని తొలుత నిర్మూలించాలి. కులాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం మంచిదే అయినా.. అర్హులను కూడా గుర్తించాలి. అర్హులకే ప్రభుత్వ పథకాలు అందాలి. ఆర్తిక అసమానతలే ఇందుకు గీటురాయి కావాలి. కులగణన ఆధారంగా కేవలం రాజకీయంగా మాత్రమే లబ్ధి పొందగలరని భావించాలి.

మొదటిపేజీ తరువాయి

# హరీశ్ రావు చురక

స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమం 'వంట అయ్యాక గరిటె తిప్పినట్లు'గా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఉద్యోగ భర్తీ ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే, తమ ప్రభుత్వ ఘనతగా నియామక పత్రాల జారీ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడి చేస్తుండటం దౌర్భాగ్యమన్నారు. ఫిబ్రవరి 1, 2024 న గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇస్తామని పత్రికల సాక్షిగా ప్రచారం చేసిన కాంగ్రెస్, దాని నుంచి విద్యార్థుల దృష్టి మరల్చేందుకే ముందు రోజున స్టాఫ్ నర్సులకు నియామక పత్రాల జారీ కార్యక్రమాన్ని ఆర్భాటంగా నిర్వహిస్తోందన్నారు. చేయని పనులకు డబ్బా కొట్టుకోవడానికి బదులు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై శ్రద్ధ చూపాలని సూచించారు.

తెలంగాణ వైద్యారోగ్య రంగాన్ని దేశంలోనే నెంబర్ 1 స్థానానికి చేర్చే లక్ష్యంలో భాగంగా పెద్ద సంఖ్యలో ఆసుపత్రుల నిర్మాణంతో పాటు, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని తమ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ క్రమంలో వైద్య సిబ్బంది కొరత లేకుండా ఉండేందుకు మెడికల్, నర్సింగ్, పారామెడికల్, ఫార్మాసిస్టు, ఇతర సిబ్బంది రిక్రూట్మెంట్‌కు శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా 5,204 స్టాఫ్ నర్స్ పోస్టులకు 2022 డిసెంబర్ 30న నోటిఫికేషన్ విడుదల చేయగా, 2023 జూన్ 22న 1,890 పోస్టులను కలుపుతూ ఉత్తర్వులు జారీ చేసిందని, దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 7,094కు పెరిగినట్లు చెప్పారు. 2023 ఆగస్ట్ 2న ఉద్యోగాలకు పరీక్ష నిర్వహించి, తుది ఫలితాలు విడుదల చేసే సమయానికి ఎన్నికల కోడ్ వచ్చిందని... దీంతో తుది ఫలితాల విడుదలకు ఆటంకం కలిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నియామక పత్రాలు ఇచ్చే పేరిట హడావుడి చేస్తోందని విమర్శించారు. స్టాఫ్ నర్సు నోటిఫికేషన్ తమ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకుంటోందన్నారు.

### ఉద్యోగ నోటిఫికేషన్లు ఎప్పుడు?

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం, ఏడాదిలోగా 2 లక్షల పోస్టులను భర్తీ చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ఆమోదించి, అభ్యర్థులకు ఎలాంటి అప్లికేషన్ ఫీజు లేకుండా, ఏడాదిలోపే అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని, అలాగే గతంలో ప్రారంభించిన నియామకాల ప్రక్రియను వాటి షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ పేరిట పత్రికల్లో ప్రకటనలు విడుదల చేసిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్లుగా ఫిబ్రవరి 1వ తేదీన గ్రూప్ 1 నోటిఫికేషన్, ఏప్రిల్ 1న గ్రూప్ 2, జూన్ 1న గ్రూప్ 3, 4 నియామకాలకు నోటిఫికేషన్, మార్చి1న పోలీసు సహా తరహా యూనిఫాం పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీలను నమ్మి ఎదురుచూస్తున్న ఉద్యోగ అభ్యర్థులకు, విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.

### నర్సింగ్ ఆఫీసర్లకు శుభాకాంక్షలు..

స్టాఫ్ నర్సులుగా ఎంపికై బుధవారం నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులకు హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మన్ననలు పొందేలా అత్యుత్తమ సేవలందించి, ఉద్యోగంలో రాణించాలని ఆకాంక్షించారు. మొత్తం 7,094 స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్ఆర్బీ)ని అభినందించారు. తమ ప్రభుత్వం నర్సుల సేవలను గుర్తించి, వారి గౌరవాన్ని మరింత పెంచేలా వృత్తి పేరును ఉన్నతీకరించిందని హరీశ్ రావు అన్నారు.

స్టాఫ్ నర్సని నర్సింగ్ ఆఫీసర్‌గా, హెడ్ నర్సని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌గా, హెడ్ నర్సని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2ను డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 1ను చీఫ్ నర్సింగ్ ఆఫీసర్‌గా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. నర్సు పోస్టుల పేరును తమ ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో విడుదల చేసి ఉన్నతీకరించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా స్టాఫ్ నర్సులుగా పరిగణించడం శోచనీయమన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన వాసవి క్లబ్ సభ్యులు

**భద్రాద్రి జిల్లా బ్యూరో జనవరి :30 మరో ఉదయం**

మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా మణుగూరులోని వాసవీ క్లబ్, వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ప్రతినిధులు అధ్యక్ష కార్యదర్శులు వాసవీనగర్ లోని గాంధీజీ విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 2నిమిషాల మౌనం పాటించి. ఆయన దేశం కోసం చేపట్టిన అహింసా విధానాన్ని కొనియాడుతూ సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం స్వచ్ భారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్, వనితా వైభవం మణుగూరు ప్రతినిధులు ప్రెసిడెంట్ కేసా రాజేంద్ర ప్రసాద్, సెక్రెటరీ మిట్టపల్లి శ్యామ్, ప్రెసిడెంట్ బోగ్గవరపు అంజలీ, జోన్ చైర్మన్ శేషు బాబు, రీజియన్ చైర్మన్- 6 సిల్వర్ స్టార్ కడవెండి విశ్వ నాథ గుప్తా, చిత్తలూరి రమేష్ బాబు, కత్తి రాము, నాగరత్నమణి, మురహరి, వడియాల ప్రభాకర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.




## గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి జిల్లా బ్యూరో జనవరి: 30 మరో ఉదయం**

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను, పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి అమరుల సంస్మరణార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతమాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో ప్రాణాలు త్యాగం చేశారని, దేశ సముపార్జన కోసం అమరులైన ఆ త్యాగమూర్తుల జ్ఞాపకార్థం జాతిపిత గాంధీ వర్ధంతి జనవరి 30న అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను, ప్రాణ త్యాగాల స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ ప్రత్యేక పాత్ర పోషించారని చెప్పారు. స్వేచ్ఛ కోసం సత్యం, అహింస మార్గాన్ని ఎంచుకొని పలు ఉద్యమాలు చేశారన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల పోరాటాలు, ప్రాణ త్యాగాలు వెలకట్టలేని వని చెప్పారు. అలాంటి మహనీయుల ఆశయాలు, విలువల స్ఫూర్తితో నేటి తరం ముందుకు సాగాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు మధుసూదన్ రాజు, డిఆర్వో రవీంద్రనాథ్, డిసిఓ వేంకటేశ్వర్లు, అన్ని శాఖల అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఫిబ్రవరి 15న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ హుస్సేన్ నాయక్

**భద్రాద్రి జిల్లా బ్యూరో జనవరి: 30 మరో ఉదయం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరని సోమవారం సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15న సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగాను దానితోపాటు సెలవుదినంగా ప్రకటించాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ ని కలసి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బర్మావత్ హరినాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ జిల్లా గౌరవ అధ్యక్షులు బాబు నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు గూగులోతు బద్రు నాయక్ బోడ రమేష్ నాయక్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ రాందాస్ నాయక్ పాపాలాల్ నాయక్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవి నాయక్ యువసేన జిల్లా అధ్యక్షులు బానోత్ భరత్ నాయక్ టేకులపల్లి మండల అధ్యక్షులు బానోత్ నాగరాజు నాయక్ మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## దేశవ్యాప్త కార్మిక సమ్మెను గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎన్ రాజు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి జనవరి 30 :మరో ఉదయం**

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక, ప్రజా, రైతాంగ వ్యవసాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎన్.రాజు అన్నారు. మంగళవారం నాడు కేశంపేట్ మండలంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బీసా సాయిబాబా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కార్మికుల రైతుల వ్యవసాయ కార్మికుల సమావేశం నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లవుతున్నా ప్రజలకు చేసిందేమి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న కేంద్ర కార్మిక సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మిక సమ్మె జరగనుందని తెలిపారు. కార్మిక, కర్షక వర్గాలు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు అదేవిధంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీను నాయక్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని%జూ% పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉంచాలని నాలుగు లేబర్ కోడ్లను విద్యుత్ సౌరణ బిల్లును రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల వాటాలను ఆపాలని అందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపాధి హామీ పథకాన్ని విస్తరించాలని రోజు కూలి 600 రూ లు పెంచి జాతీయ ఉపాధి హామీ చట్టం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజనం కార్మికుల వ్యవసాయ కార్మికుల రైతులు గ్రామపంచాయతీ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు సిఐటియు మండల కన్వీనర్ శ్రీనివాస్ మమత వసంత సుజాత అక్కమ్మ కళావతి అక్కమ్మ జయమ్మ అలివేలు అలివేలు వెంకటమ్మ సావిత్రి రాజు రాములు నరేష్ తదితరులు పాల్గొన్నారు..



మరో ఉదయం

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృషి చేస్తాం: బండి రమేష్

**కూకట్పల్లి మరో ఉదయం న్యూస్:**

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృషి చేస్తాం, హామీని నిలబెట్టుకుంటాం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, మున్నూరు కాపులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు కొరకు నా వంతు కృషి చేస్తానని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నారు, మంగళవారం మధ్యాహ్నం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆకుల బాలకృష్ణ, కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ "బి బ్లాక్" అధ్యక్షులు తూము వేణు కలిసి వచ్చి నాకు ఇచ్చిన ఈ వినతి పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి అందజేస్తానని సానుకూలంగా స్పందించి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, శేరే సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# జాతిపిత మహాత్మా గాంధీ 76 వర్ధంతి కార్యక్రమం

**భద్రాద్రి జిల్లా బ్యూరో కర్నే బాబు జనవరి :30 మరో ఉదయం**

జాతిపిత మహాత్మా గాంధీ 76 వర్ధంతి సందర్భంగా వాసవి నగర్ మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర ఘన నివాళులు అర్పించడం జరిగింది. మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్రం సాధించిన నాయకులలో అగ్రగన్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని జాతిపిత అని గౌరవిస్తారు. సత్యం అహింస గాంధీ నమ్మిన సిద్ధాంత మూలాలు, సహాయ నిరాకరణ సత్యాగ్రహం అతని ఆయుధాలు. ఈ కార్యక్రమంలో ఎల్ ఐ సి డివో గూడవల్లి లక్ష్మణరావు, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గాజుల పూర్ణ చందర్రావు, డాక్టర్ సమ్మయ్య, పిఆర్సి గాజుల రమేష్ కుమార్, ముత్తం శెట్టి నాగేశ్వరరావు, వాసవి నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




# టిపిసిసి ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డిని కలిసిన శ్రీనివాస్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 30 :మరో ఉదయం**

టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డిని కలిసిన చేవెళ్ల కాంగ్రెస్ యువ నాయకులు దావల్ గారి శ్రీనివాస్ రెడ్డి . మంగళవారం ఉదయం ఎలుగంటి మధుసూదన్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు . ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం,ప్రజల కోసం పని చేస్తుంది అని ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు.



# మహిళలకు ఆర్థిక అసమానతలు తొలగాలి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**మహిళలతోనే అభ్యున్నతి : తీగల అనితా రెడ్డి**

**మహిళ పరస్పర సహాయక పొదుపు పరపతి సహకార సంఘం భవనం ప్రారంభోత్సవం**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 30 : మరో ఉదయం**

అసమానత, అణచివేత, ఆర్థిక విశ్వసనీయత మరియు ఇతర సాంఘిక దురాచారాల భారాన్ని ఎక్కువగా మహిళలు భరించేలా కాకుండా సమాజంలో మహిళల పట్ల వివక్ష లేకుండా ఆర్థిక అసమానతలు తొలగించే విధంగా వారిని అభివృద్ధి పథంలో నడిపించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అదేవిధంగా దేశ అభ్యున్నతి మహిళలపై ఆధారపడి ఉంటుందని రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితారెడ్డి అన్నారు. ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామంలో మహిళ పరస్పర సహాయక పొదుపు పరపతి సహకార సంఘం భవనం ప్రారంభోత్సవం, అదేవిధంగాకడియాల కుంట తాండాలో ప్రహరి గోడను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జెడ్పి చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ అధికారులు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చైర్ పర్సన్ అనితారెడ్డి లో మాట్లాడుతూ.. శతాబ్దాలుగా, మహిళలు వృత్తిపరమైన మరియు వ్యక్తిగత ఔన్నత్యాన్ని సాధించకుండా నిరోధించే బానిసత్వంలో జీవిస్తున్నారనీ సామాజికంగా మరియు ఆర్థికంగా మహిళలకు సాధికారత వారి సరైన గౌరవప్రదమైన స్థితిని పునరుద్ధరించడానికి, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని అన్నారు. అన్ని వర్గాల మహిళల అంతర్గత బలం, సృజనాత్మకత మరియు ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి బలమైన పునాదిని అందించే మహిళా సాధికారత కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించిందనీ, మహిళలు ఇప్పుడు కట్టుబాట్లు వదిలిపెట్టి ప్రపంచంలోకి వెళ్లగలుగుతున్నారనీ నైపుణ్యాలు, విశ్వాసంతో ఎలాంటి సవాలునైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నారనీ అన్నారు. ధైర్యాన్ని ప్రదర్శిస్తున్న



మహిళలు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజంలో సత్ఫలితాలు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటరామిరెడ్డి ఎంపీపీ ఖాజా అహ్మద్ ఇద్రిస్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, శ్రీను నాయక్, నెహ్రూ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు..

# వాసవి క్లబ్, వనిత క్లబ్ 2024 ప్రమాణస్వీకారం

## ప్రపంచవ్యాప్తంగా వాసవి క్లబ్ సేవలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 30 :మరో ఉదయం**

వాసవి క్లబ్ ,వనిత క్లబ్ షాద్ నగర్ 2024 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహొత్సవము షాద్నగర్ పట్టణంలోని విజయనగర్ కాలనీలో గల శ్రీ రామలింగేశ్వర సహకార సంఘ భవనంలో మంగళ వారం నిర్వహించడం జరిగింది.అధ్యక్షునిగా గుడిపల్లి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా ఎంవీఎస్ సురేష్, కోశాధికారిగా కల్వ మాణిక్యం , వనిత క్లబ్ అధ్యక్షురాలిగా కొండ రమ, ప్రధాన కార్యదర్శిగా కల్వ పుష్పలత, కోశాధికారిగా పాపిశెటి స్వప్న తో క్లబ్ గవర్నర్ సూరిశెట్టి నరసింహ గుప్తా ప్రమాణ స్వీకారం చేయించారు . అలాగే వివిధ హొదా లో ఉన్న సభ్యులచే డిస్టిక్ ఉపాధ్యక్షులు అల్లాటి పరమేష్, సరపు అనంతం, క్యాబినెట్ ట్రెజరర్ ఇరుకుల పద్మజ , ఆర్ సి బాలా రాజేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథ నాగేష్, గవర్నర్ సూరి శెట్టి నరసింహ మాట్లాడారు. హైదరాబాదులో పుట్టి న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ స్థాయిలో ఏటా కోట్లాది రూపాయల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని వివరించారు. వాసవి క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందని చెప్పారు. వాసవి క్లబ్ షాద్నగర్, వనిత క్లబ్ షాద్ నగర్ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఆర్థికంగా వెనుకబడిన పదిమంది చిరు వ్యాపారులకు లక్ష రూపాయలు వడ్డీ లేని రుణాలను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ దొంతు పాండురంగయ్య, డిస్టిక్ సీఎంఆర్ ఇన్చార్జ్ పాలాది వెంకటరమణ, రీజియన్ సెక్రెటరీ తాటి రామచంద్రుడు , జెడ్.సి గార్లపాటి నవీన్ కుమార్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు కల్వ యాదగిరి, మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు..




# మహిళ జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లిన మహిళ కానిస్టేబుల్ సస్పెండ్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 30 : మరో ఉదయం**

హైకోర్టుకు వ్యవసాయ వర్సిటీ భూముల అప్పగింతపై నిరసన చేపట్టిన ఓ ఏబీవీపీ కార్యకర్తను జుట్టుపట్టి ఈడ్చుకెళ్లిన ఘటనలో ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చింది. ఘటనకు బాధ్యురాలైన మహిళా కానిస్టేబుల్ను సోమవారం సస్పెండ్ చేసింది.ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ భూములు హైకోర్టుకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 55 జారీ చేసింది.ఈ జీవోను వెనక్కి తీసుకోవాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహి స్తున్నాయి. ఇందులో భాగంగా ఈ నెల 24న ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అయితే, స్థానిక పోలీసులు విద్యార్థులను చెదరగొట్టారు. ఆ సమయంలో కానిస్టేబుల్ ఆయేషా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీని హొండా యాక్టివాపై వెంబడిస్తూ జుట్టు పట్టి ఈడ్చుకెళ్లారు. దీంతో ఆ యువతి కింద పడి తీవ్ర గాయాలపాలై దవాఖానలో చికిత్స పొందుతున్నది...



# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక...

**సభ్యులకు నియామకపత్రం అందించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్**

**మరో ఉదయం ప్రతినిధి శేర్లింగంపల్లి**

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ సభ్యులుగా నియమించబడిన కొమరనేని లక్ష్మీనారాయణ,సూర్య సత్యనారాయణ రాజు,గోగినేని వంశీకృష్ణ,యార్లగడ్డ సుశీల,పోలూరు రవీంద్రనాథ్ రెడ్డి, దొడ్ల బ్రహ్మానంద గౌడ్, సదా శ్రీనివాస్ కి నూతన కమిటీ నియామకపత్రంను వి.జగదీశ్వర్ గౌడ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం గౌడ్,కావూరి ప్రసాద్,వెంకటేష్, నాగయ్య,దగ్గిపాటి,వాసు, రామకోటేశ్వర రావు,శ్రీనివాస్ రావు,రాజేందర్ ప్రసాద్,వెంకట్ రావు,కొఠారి వెంకట్,ఎస్.వి రావు తదితరులు పాల్గొన్నారు..



# రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత

**శంషాబాద్ డివిజన్ ట్రాఫిక్ ఏసిపి చంద్ర శేఖర్ రెడ్డి**

**షాద్ నగర్ లో రోడ్డు భద్రతపై అవగాహన**

**బైకులతో ర్యాలీ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 30 : మరో ఉదయం**




రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలనీ శంషాబాద్ డివిజన్ ట్రాఫిక్ శాఖా ఏసిపి చంద్ర శేఖర్ రెడ్డి అన్నారు. భద్రతా వారోత్సవాల సందర్భంగా స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. షాద్నగర్ పట్టణానికి చెందిన సిఐ ప్రతాప్ లింగం, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాలు నాయక్ సిబ్బంది మరియు బైక్ రైడర్లు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. మితిమీరిన వేగంతో అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబ సభ్యులకు తీరని దుఃఖాన్ని మిగిల్చుతున్నారని, ప్రతి ఒక్కరు ఒక్క క్షణం ఆలోచించి, ప్రయాణం చేయాలని సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో ట్రాఫిక్ ఎస్సై రవీందర్ నాయక్ రోడ్డు నిబంధనలపై మాట్లాడుతూ.. ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా వాహనదారులు కొద్దిరోజులు మాత్రమే నిబంధనలు అనుసరిస్తూ మళ్లీ యథావిధిగా మారుతున్నారనీ ఏ విషయంలోనైనా చట్టాలు కఠినంగా అమలు చేస్తే వచ్చే ఫలితాల కన్నా ప్రజలు స్వచ్ఛందంగా చట్టం పరిధిలో నడుచుకుంటేనే ఆశించిన ఫలితాలు వస్తాయని గుర్తు చేశారు.వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ముఖ్యంగా తాగి వాహనాలను నడిపే వారి వల్ల, ర్యాష్ డ్రైవింగ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలతో భారీగా ప్రాణనష్టం జరిగే ఆస్కారం ఉంటుంది. కాబట్టి తాగి వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత రవాణా శాఖ నుంచి డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతనే వాహనాలు నడపాలన్నారు.ఈ ర్యాలీలో వాహనదారులు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ ఫేమస్ ఐకియా ఫర్నిచర్ ఇక ఇంటి వద్దకే డెలివరీ

**2018లో హైదరాబాదులో ఐకియా స్టోర్ ప్రారంభం**

**పొరుగు రాష్ట్రాల నుంచి కూడా హైదరాబాద్ స్టోర్ కు వినియోగదారుల రాక**

**ప్రజాదరణ నేపథ్యంలో హోమ్ డెలివరీ ప్రారంభించిన ఐకియా**

**7,500 రకాల ఫర్నిచర్ ఐటమ్ లతో ఈ-కామర్స్ సేవలు**

ప్రపంచంలోనే అతి పెద్ద ఫర్నిచర్ సంస్థ ఐకియా హైదరాదులోనూ షోరూమ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. కొన్ని వేల రకాల ఫర్నిచర్ ఐటమ్ లు ఐకియా స్టోర్ లో లభ్యమవుతాయి. స్వీడన్ కు చెందిన ఈ ఫర్నిచర్ దిగ్గజం 2018లో హైదరాబాదులో కాలుమోపింది. హైదరాబాద్ వాసులే కాదు, పొరుగు రాష్ట్రాల వారు కూడా ఇక్కడి స్టోర్ ను సందర్శిస్తుంటారు. ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని ఐకియా హైదరాబాద్ స్టోర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు హోమ్ డెలివరీ ఇవ్వాలని నిర్ణయించింది. ఆయా రాష్ట్రాల్లోని 62 జిల్లాలకు ఇంటి వద్దకే డెలివరీ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్టు ఐకియా నేడు వెల్లడించింది. ఐకియా ఈ-కామర్స్ ద్వారా 7,500 ఉత్పత్తులకు ఈ హోమ్ డెలివరీ సదుపాయం వర్తిస్తుంది. వినియోగదారులు ఐకియా యాప్, ఐకియా వెబ్ సైట్, ఫోన్ షాపింగ్ ద్వారా ఐకియా ఈ-కామర్స్ స్టోర్ నుంచి కొనుగోలు చేయవచ్చు. ఫలానా ప్రాంతానికి హోమ్ డెలివరీ ఉంటుందా, లేదా అనేది పిన్ కోడ్ ఆధారంగా తెలుసుకోవచ్చు.

# సినిమా వార్తలు

## శరవేగంగా పుష్ప చిత్రీకరణ

### వాయిదా వార్తలను తోసిపుచ్చిన చిత్రబృందం


పుష్ప చిత్రం దేశవ్యాప్తంగా ఎంత సంచలనం సృష్టించిందో తెలిసిందే. ఈ చిత్రానికి సీక్వెల్‌గా పుష్ప-2 సినిమా తెరకెక్కుతోంది. తొలి భాగం సాధించిన విజయంతో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్న నేపథ్యంలో మేకర్స్, ముఖ్యంగా సుకుమార్ ఈ చిత్రాన్ని పార్ట్1ను మించేలా జాగ్రత్తగా తెరకెక్కిస్తున్నాడు. అదీ కాక ఈ చిత్రానికి అల్లు అర్జున్ కు ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం దక్కడంతో ఎంతో బాధ్యతతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రష్మిక మందన్నా కథానాయికగా, పాహాద్ ఫాజిల్, సునీల్, అనసూయ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోండగా దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ చిత్రాన్ని ఆగస్ట్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించగా ఓ రెండు మూడ్రోజుల నుంచి పుష్ప-2 విడుదల వాయిదా అంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై బన్నీ డిజిటల్ టీమ్ వివరణ కూడా ఇచ్చింది. అనుకున్న సమయానికే పుష్పరాజ్ ర్యాంపేజ్ ఖాయం అంటూ ట్వీట్ సైతం చేశారు. తాజాగా సుకుమార్ టీమ్ మరోసారి ఈ చిత్రం విడుదల తేదీ విషయంలో స్పష్టతనిచ్చింది. ఇంకా 200 రోజుల్లో పుష్పరాజ్ రూల్స్ ప్రారంభం కానున్నాయి' అని చెబుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో పుష్ప-2 విడుదలలో ఎలాంటి మార్పు లేదని మరోసారి క్లారిటీ ఇచ్చినట్లైంది.




## వరుస సినిమాలతో బిజీగా అనుపమ

కేరళ కుట్టి అనుపమ పరమేశ్వరన్?కు తెలుగులో ఉన్న ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది. త్వరలోనే టిల్లు స్క్వేర్ సినిమాతో రాబోతుంది ఈ బ్యూటీ. తెలుగు, తమిళ్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉంటుంది అనుపమ. ఉంగరాల కురులతో.. కలువ కళ్లతో యూత్‌ను కట్టిపడేస్తుంది. అటు సినిమాలు చేస్తూనే.. ఇటు సోషల్ మీడియాలో యాక్టివ్?గా ఉంటూ ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన నెట్టింట తెగ వైరల వుతున్నాయి. అటు సినిమాలు చేస్తూనే.. ఇటు సోషల్ మీడి యాలో యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన నెట్టింట తెగ వైరల వుతున్నాయి. పట్టు చీరలో.. జడలో మ్లలెపూలు.. మెడలో తాళి చూపిస్తూ కొన్ని ఫోటోస్ షేర్ చేసింది ఈ కేరళ కుట్టి. దీంతో అనుపమ ఫోటోస్ పై ఫన్నీగా కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.





## అరుంధతి లాగానే హనుమాన్ విజయం




టాలీవుడ్‌లో సంక్రాంతి అంటే సినిమా పండుగగా భావిస్తుంటారు. తెలుగు ప్రేక్షకులు థియేటర్లకు తరలి వచ్చే అతి పెద్ద సీజన్ కావడం, కంటెంట్ ఎలా ఉన్నా అంతో ఇంతో కలెక్షన్స్ వచ్చే ఛాన్స్ ఉంటుంది కాబట్టి, ప్రతి ఒక్కరూ అదే టైంలో రావాలని కోరుకుంటారు. అలాంటి మ్యాజిక్కే దాదాపు 15 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో రిపీట్ అయింది. సంక్రాంతి పోరు ఎంత రసవత్తరంగా ఉంటుంది.. అయితే కంటెంటే కింగ్ అని, కంటెంట్ బాగుంటే సినిమాను ఎవ్వరూ ఆపలేరని 2024 ఫెస్టివల్ సీజన్ మరోసారి నిరూపించింది. చిన్న సినిమాగా వచ్చిన 'హను-మాన్' బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేసింది. ప్రేక్షకుల హృదయాలను గెలుచుకొని పొంగల్ విన్నర్ గా నిలిచింది. ఈ క్రమంలో టాలీవుడ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన 'సంక్రాంతి సినిమా'గా సరికొత్త రికార్డ్ సృష్టించింది. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జ, అమృత అయ్యర్ ప్రధాన పాత్రలతో తెరకెక్కిన పాన్ ఇండియా సూపర్ హీరో మూవీ 'హనుమాన్'. ఈ సంక్రాంతికి సూపర్ స్టార్ మహేష్ బాబు, కింగ్ అక్కినేని నాగార్జున, విక్టరీ వెంకటేష్ లాంటి స్టార్ హీరోల సినిమాలతో పాటుగా రిలీజైంది. తొలి రోజు నుంచే వాటికి గట్టి పోటీ ఇవ్వటమే కాదు, బాక్సాఫీస్ దగ్గర కంప్లీట్ డామినేషన్ చూపించింది. తెలుగులో రాష్టాల్లోనే కాదు, విడుదలైన అన్ని ప్రాంతాల్లోనూ అనూహ్యమైన వసూళ్లు సాధించింది. హనుమాన్' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా రూ. 270 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. తెలుగులో అల్లు అర్జున్ 'అల వైకుంఠపురములో' ఇప్పటి వరకు అత్యధిక వసూళ్లు సాధించిన సంక్రాంతి చిత్రంగా ఉండగా, ఇప్పుడు హనుమాన్ సినిమా దాన్ని బీట్ చేసి టాప్ లో నిలిచింది. ఇక నార్త్ అమెరికాలో 5 మిలియన్ డాలర్లకుపైగా కలెక్షన్స్ తో దూసుకుపోతోంది. ఇప్పుడు 'హనుమాన్' మాదిరిగానే సరిగ్గా 15 ఏళ్ళ క్రితం 'అరుంధతి' సినిమా కూడా సంచలన విజయం సాధించింది. అనుష్క ప్రధాన పాత్రలో కోడి రామకృష్ణ దర్శకత్వంలో ఈ హారర్ ఫాంటసీ మూవీ తెరకెక్కింది. 2009 సంక్రాంతి కానుకగా జనవరి 16న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఎలాంటి అంచనాలు లేకుండా థియేటర్లలోకి వచ్చిన ఈ విమెన్ సెంట్రిక్ సినిమా.. స్టార్ హీరోల సినిమాల రేంజ్ లో హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో నడిచింది. రూ. 13 కోట్ల బ్జడెట్ తో తీస్తే, రూ. 70 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. ప్రస్తుతం అందరూ 'హనుమాన్' గురించి ఎలా మాట్లాడుకున్నారో, అప్పుడు 'అరుంధతి' గురించి కూడా అలానే మాట్లాడుకున్నారు. ఈ చిత్రం పది నంది అవార్డులు, రెండు ఫిలింఫేర్ సౌత్ అవార్డులతో సహా అనేక అవార్డులు రివార్డులు

## దేవర విడుదలలో మళ్లీ అనుమానాలు

### పలు చిత్రాల విషయంలో ఇవే సందేహాలు

ఈ మధ్యకాలంలో తెలుగు సినీ పరిశ్రమలో సినిమాల రిలీజ్ డేట్స్‌పై పెద్ద చర్చలే జరుగుతున్నాయి. సినిమాల మధ్య ఎక్కువగా క్లాష్ రాకూడదని, అన్ని సినిమాలకు సమానంగా లాభాలు వచ్చేలా చూడాలని నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు చర్చించుకొని మూవీస్ రిలీజ్ డేట్స్‌ను అనౌన్స్ చేస్తూ ఎవరికీ నష్టం జరగకుండా చూస్తున్నారు. సంక్రాంతి సినిమా విడుదలల సమయంలో కూడా అదే జరిగింది. అప్పుడు చాలా చిత్రాలు సంక్రాంతికే విడుదల అవ్వాలని నిర్ణయించుకోగా.. దిల్ రాజు సమక్షంలో మీటింగ్ పెట్టి 'ఈగల్' వెనక్కి తప్పుకుంటున్నట్టు తెలిపారు. కొరటాల శివ, ఎన్టీఆర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'దేవర' భారీ స్థాయిలో చిత్రీకరణ జరుపుకుంటోంది. అందుకే ఏ పోటీ లేకుండా ఈ మూవీని ఏప్రిల్ 5న విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించుకున్నారు. ఈ మూవీని సోలో రిలీజ్ చేయడానికి సూర్య హీరోగా నటిస్తున్న 'కంగువ'ను సైతం వెనక్కి తప్పించారు. కానీ ఇంతలోనే ఫ్యాన్స్‌కు ఊహించని ట్విస్ట్ ఇచ్చారు 'దేవర' మేకర్స్. ఈ సినిమా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్సులు ఉన్నాయని టాలీవుడ్‌లో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇక తాజాగా ఇదే విషయంపై దిల్ రాజు క్లారిటీ ఇచ్చారు. అంతే కాకుండా తను నిర్మిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' రిలీజ్ డేట్ గురించి కీలక అప్డేట్‌ను అందించారు. అయితే 'దేవర' పోస్ట్‌పోన్ అయినట్టేనా అని అడగగా.. ఒకవేళ పోస్ట్‌పోన్ అయితే మేము వస్తామని చెప్తున్నామంటూ 'ఫ్యామిలీ స్టార్' గురించి స్పష్టం చేశారు. ప్రస్తుతం దిల్ రాజు నిర్మిస్తున్న పలు చిత్రాల్లో విజయ్ దేవరకొండ, పరశురామ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఫ్యామిలీ స్టార్' కూడా ఒకటి. ఈ మూవీ సంక్రాంతికే విడుదల కావాల్సి ఉన్నా.. పోటీ ఎక్కువగా ఉండడంతో సమ్మర్‌కు పోస్ట్‌పోన్ అయ్యింది. ఈగల్' సోలో రిలీజ్ అవుతుందని అప్పట్లో ఆ మూవీ నిర్మాతలకు మాటిచ్చారు దిల్ రాజు. కానీ ఇప్పుడు దానికి పోటీగా 'ఊరి పేరు భైరవకోన' వస్తున్నట్టు ప్రకటించింది. అదే విషయంపై మాట్లాడుతూ.. 'ఊరి పేరు భైరవకోన' పోస్ట్‌పోన్ చేయడానికి నిర్మాతలు ఒప్పుకున్నారని దిల్ రాజు ప్రకటించారు. ఫిబ్రవరి 9న నాలుగు సినిమాలు ఉన్నాయి. 16న ఫ్రీగా ఉంది అని రాజేశ్, అనిల్‌కు నేనే చెప్పాను. మాట్లాడగానే వాళ్లు ఒప్పుకొని 16న వస్తున్నారు. ఒక వారం లేట్‌గా వాళ్లు వస్తున్నారు. ఎలాగో వాళ్ల పాట పెద్ద హిట్ అయ్యింది. సినిమా కూడా హిట్ కావాలని అందరం కోరుకుంటున్నాం. దాదాపు వాళ్లకు సోలో రిలీజ్‌లాగానే ఉంది. ఏదైనా చిన్న సినిమాలు వస్తాయేమో కానీ ఎక్కువశాతం వాళ్లది సోలో రిలీజ్ ఉంటుంది' అంటూ 'ఊరి పేరు భైరవకోన' పోస్ట్‌పోన్‌పై దిల్ రాజు క్లారిటీ ఇచ్చారు. 'ఈగల్' ఫిబ్రవరి 9న, 'ఊరి పేరు భైరవకోన' ఫిబ్రవరి 16న ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.

Edited,printed,published and Owned by sredharPrinted at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com